

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శుక్రవారం 25 అక్టోబర్ 2024 6 పేజీలు




# విజృంభిస్తున్న దోమలు..
# మంచం పట్టిన పల్లెలు..



- చిన్న ప్రాణి.. పెద్ద ప్రమాదం
- పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం
- పరిశుభ్రత, జాగ్రత్తలతోనే నివారణ

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

వర్షాకాలం వచ్చిందంటే దోమలు, ఈగలు విజృంభించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతుండడం సాధారణమే.. కానీ మరేప్పుడు లేనంతగా ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకు పల్లెల్లో పారిశుధ్యం పడకేయడం.. ఎక్కడ చూసినా దుర్గంధం మురుగు నీటి ప్రవాహం తాండవిస్తోంది. పారిశుధ్యం మెరుగునకు చేపట్టాల్సిన చర్యల విషయంలో జిల్లా, మండల అధికార యంత్రాంగం ఎన్ని మార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తాచెదారాలు, ఫాగింగ్ చేయక పోవడం, మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో గ్రామాలు విష జ్వరాలతో పడకేస్తున్నాయి.

2లో





## కన్కల్ - అమర్ల బండ గ్రామాల మధ్య
# తారు రోడ్డును దున్నేసిన వైనం

- లక్షలతో కూడుకున్న తారు రోడ్డును దున్నేశారు
- రోడ్డుపై కేజీ వీల్స్ వెళితే పట్టుకొని కేసులు చేసే అధికారులు

రోడ్డు దున్నిన వారిపై చర్యలు తీసుకుంటారా...వేచి చూడాలి ..?

**సూర్య కామారెడ్డి /తాడ్వాయి**

ఒక గ్రామానికి రోడ్డు వేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది.ప్రభుత్వం వెచ్చించిన డబ్బులతో గ్రామాల మధ్య సత్సంబంధాలు మెరుగు పడాలంటే ప్రధాన భూమిక పోషించేది రహదారులే...అలాంటి (మిగతా 2లో)





## తీసుకున్నా రుణాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- పండ్ల తోటల సాగుపై రైతులకి అవగాహన కల్పించాలి
- పండ్ల తోటలు, నర్సరీ, డైరీ ఫాం, ధాన్యం కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున



మాచారెడ్డి మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్తపల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడ్డిలోని సారీ సెంటర్, లక్ష్మీ రావులపల్లిలోని డైరీ ఫాం లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు. తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు (మిగతా 2లో)

# విజృంభిస్తున్న దోమలు..మంచం పట్టిన పల్లెలు

సూర్య నిజామాబాద్ ప్రతినిధి

వాతావరణ మార్పులు, ఒకవక్క వర్షాలు, మరోపక్క పారిశుద్ధ్య నిర్లక్ష్యం వెరసి గ్రామాలలో ఒక్కసారిగా విష జ్వరాలు, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు పంజా విసురుతున్నాయి. దీంతో గ్రామాలలో ప్రజలు సతమతమవుతున్నారు. దీనంతటికీ కారణం అపరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు పాగింగ్ కనీసం వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో ఒక్కసారి కూడా చేయకపోవడంతో దోమలు విలయతాండవం చేస్తున్నాయి. దీంతో ప్రజలు జ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూలు కడుతున్నారు మామూలు జ్వరం వస్తేనే వేలాది రూపాయలు లాగే ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డెంగీ వస్తే మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. టెస్టుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. చివరికి డెంగీ సోకిందని ఆసుపత్రిలో అడ్మిట్ కావాల్సిందే ఇబ్బందులు తప్పవని రోగిని భయపెట్టడంతో డెంగీ జ్వరం ప్రమాదకరం కావడంతో బాధితులు ఆసుపత్రుల్లో చేరి వేలాది రూపాయలను చెల్లిస్తున్నారు.

### వైరస్ తోనే జ్వరాలు.

వాతావరణం మారడంతో పాటు అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. దోమల నుంచి కంటికి కనిపించని వైరస్‌లు.. బ్యాక్టీరియాలో ఈ సీజన్‌లోనే వృద్ధి చెందుతాయి. ప్రధానంగా దోమకాటుతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దోమ చిన్నదే కానీ దాని కాటు వల్ల వచ్చే వ్యాధులు మాత్రం చాలా ఉన్నాయి. డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధులన్నీ దోమల కుట్టడం ద్వారా వస్తాయి. సీజన్ వ్యాధులు వ్యాపిస్తుండడంతో వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్లో అధిక శాతం దోమ కాటు వల్ల వస్తున్నవే. ఈ కోలైన్. సాల్మొనెల్లా. రోటావిస్ అనే వేల రకాల వైరస్లు బ్యాక్టీరియా నీరు, ఆహారంలో కలిసినప్పుడు అతిసార డయేరియా వ్యాధులు వస్తాయి. కొన్ని రకాల వైరస్ల కారణంగా నీళ్ల విరోచనాలతో పాటు విరోచనాలు కూడా వచ్చే అవకాశాలున్నాయి. గాలిలో తేమ ఎక్కువగా ఉండడం వర్షంలో తడవడం వంటి కారణాలతో జలుబుతో పాటు వైరల్ ఫీవర్లు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించకుంటే ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

### తూతూ మంత్రంగా డ్రై డే.

మండల కేంద్రాలతో పాటు పల్లెల్లో పారిశుద్యం మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఫ్రైడే -డ్రై డే అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ క్షేత్రస్థాయిలో నీ గ్రామాల ప్రత్యేక అధికారుల తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమానిర్వాహణలో చాలావరకు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. మండల కేంద్రాలతో పాటు పల్లె వాసులను పట్టిపీడిస్తున్న పారిశు ధ్యలోపంపై మేలుకోకపోతే పల్లెవాసులు మంచం పట్టి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించింది. పారిశుధ్యం మెరుగునకు పటిష్ట చర్యలు చేపట్టే విధంగా సంబంధిత జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామాల్లో చొరవచూపకపోవడంతో పారిశుద్ధ్యం కారణంగా ఆయా గ్రామాల్లో ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# తీసుకున్నా రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేస్తున్నదని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని , తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సోమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే





విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు . గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, మహిళా శక్తి పథకం క్రింద బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులకు రు. 7500/- సంపాదిస్తున్నమని తెలిపారు. బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహా రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

సూర్య కామారెడ్డి

కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాజనీతి శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అక్టోబర్ 24 తేదీని పురస్కరించుకొని అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ మరియు మరియు రాజనీతి శాస్త్ర





విభాగ అధిపతి డాక్టర్ కే కిష్టయ్య మాట్లాడుతూ ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర మరువలేనిదని కొనియాడారు. అలాగే రాజనీతిశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం జటిలమవుతున్న అంతర్జాతీయ సంబంధాల్లో ఐక్యరాజ్యసమితి మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ పాలన విభాగ అధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్. రాములు మాట్లాడుతూ, ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పి మూడో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో ఐక్యరాజ్య సమితి అమోఘం అని తెలిపారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ జయ ప్రకాష్ గారు మాట్లాడుతూ, నిరాయుధీకరణలో, అణ్వాయుదాల నిర్మూలనలో, ఐక్యరాజ్యసమితి





గట్టి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి రాజగంబీర్ రావు మాట్లాడుతూ, భద్రత మండలి లో శాశ్వత సభ్యత్వం పొందుటకు సభ్య రాజ్యాల మద్దతు కూడకట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,అధ్యాపకులు పాల్గొన్నారు.

# కన్కల్ అమర్ల బండ గ్రామాల మధ్య తారు రోడ్డును దున్నేసిన వైనం

(మొదటి పేజీ తరువాయి)

రహదారినీ గుర్తుతెలియని వ్యక్తులు ఏకంగా 100 మీటర్ల మేర రోడ్డును ట్రాక్టర్ల సహాయంతో దున్నేసిన ఘటన తాడువాయి మండలంలోని కన్కల్ గ్రామ శివారులో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... తాడ్వాయి మండలంలోని కన్కల్ నుండి అమర్లబండకు పోయే రహదరిని కన్కల్ గ్రామ శివారులో వేసిన పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వేసిన రోడ్డును యదేచ్చగా ధ్వంసం చేయడంతో కన్కల్,అమర్లబండ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇంత పెద్ద ఘటన జరిగిన సంబంధిత అధికారులు ఏమీ తెలియనట్టు ఉండడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేదో ...వేచి చూడాల్సిందే.... ....ఇదే విషయమై తాడ్వాయి పంచాయతీరాజ్ శాఖ డీఈ సంగమేశ్వర్ అధికారిని వివరణ కోరగా... రోడ్డు ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనని ఆయన అన్నారు.దానిపై పూర్తి విచారణ చేపడుతున్నామని తెలిపారు.రోడ్డును ధ్వంసం చేసిన ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు భవనాలను నాణ్యతతో చేపట్టాలి

- సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

సూర్య కామారెడ్డి

ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాల, తదితర పనులకు ప్రతిపాదించిన పనులను నాణ్యతతో చేపట్టాలని , పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో కురిసిన వర్షాల వలన రోడ్లు, కాల్వలు, తదితర పనులకు ఆయా శాఖలు మరమ్మత్తులకు ప్రతిపాదించడం జరిగిందని, అట్టి పనులను వేగవంతం చేయాలని అన్నారు. చేపడుతున్న పనులను నాణ్యతతో నిర్వహించాలని, ప్రతీ పనికి సంబంధించిన ఫోటోలు సమర్పించాలని తెలిపారు. ఆయా పనులు పూర్తి చేసి యుటిలైజేషన్ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేస్తున్న మదన్ మోహన్ రావు మంత్రి పదవితో ఎల్లారెడ్డి ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# శ్రీ క్షేత్ర కపిలధార మన్మథ్ స్వామి పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో శ్రీక్షేత్ర కపిలధార్ మన్మథ్ స్వామి పుణ్యక్షేత్రమునకు 15వ మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణను గురువారం రోజు ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయ్, జిల్లా న్యాయస్థాన ఇంచార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర శ్రీ 108 షఠస్థల బ్రహ్మల దివ్య మంగళ ఆశిస్సులతో సిద్దేశ్వర్ మహారాజు సుంకిని, మల్లికార్జున అప్ప, సంతోష్ మహారాజ్ సారథ్యంలో, వీరశైవ జంగమ - లింగాయత్



సమాజ్ సౌజన్యంతో 2024 నవంబర్ 2 న శనివారం రోజున బోధన్ పట్టణ జంగంగల్లి లోని పురాణే (పౌదయ్య) మఠం నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ నేతృత్వంలో ప్రారంభమై కార్తీక పౌర్ణమి నాడు మన్మథ్ స్వామి వారి దివ్య జీత్త స్మరకాన్ని దర్శించుకోనే వరకు సుమారు 15 రోజులపాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాల వేల సంఖ్యలో వీరశైవ భక్తులు పాల్గొని భజనలతో, కీర్తనలతో కొనసాగుతుందని కావున ఈ కార్యక్రమమునకు బోధన్ పట్టణ, మండల మరియు గ్రామాల సమస్త వీరశైవ సమాజ్ సభ్యులందరు పాల్గోని ఈ యాత్రని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ జంగమ సమాజ్ పట్టణ అధ్యక్షులు ఎం నర్సింగ్ అప్ప, ఉపాధ్యక్షులు పౌదయ్య రాజేందర్ కుమార్, లింగాయత్ సమాజ్ ప్రముఖులు యాదవ్ పటేల్, పురాణే అజయ్ కుమార్, పురాణే దిలీప్ కుమార్, ఎం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అంబేద్కర్ నాటిక

**సూర్య భీమ్‌గల్**



అంబేద్కర్ జీవితంపై స్ఫూర్తివంతంగా జరిగిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. మాలల సంక్షేమ ఐక్య వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు బుధవారం ఎల్. జే ఫంక్షన్ హాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరుతో ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యంలా నాటక ప్రదర్శన జరిగింది. పలు దృశ్యాలకు ప్రేక్షకులు కన్నీటిపర్యంతం అయ్యారు. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ సమావేశంలో వ్యక్తులు మాట్లాడుతూ ఇప్పటి వరకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటికను 678 ప్రదర్శనలు ఇచ్చిందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత,బహుజన నాయకులు,మండల మాలల సంక్షేమ ఐక్య వేదిక నాయకులు,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



అదిలాబాద్ జిల్లాలో జరిగే రైతు సదస్సులో పాల్గొనడానికి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌నుబి ఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారు జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, యూత్ నాయకుడు మీరా శ్రావణ్ శాలువాలతో సన్మానించారు. అనంతరం కేటీఆర్ వారితో రైతు సమస్యలపై మాట్లాడారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల పాల్పడుతుందని ఆరోపించినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.

## విశ్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 5న ఉచిత కంటి వైద్య శిబిరం

**- విశ్రాంత ఉపాధ్యాయ అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం లోనీ పెన్షనర్ల భవనం లో ఉచిత కంటి వైద్య శిబిరం ను వచ్చే నెల 5 న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయ నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి డి కృష్ణమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయ అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య,లు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ కుటుంబ సభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ఆరోగ్యశ్రీ కార్డు దారులు వచ్చేనెల 5వ తారీఖున స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోనీ పెన్షనర్ల భవన్ కు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటి గంట వరకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, కంటి వైద్య శిబిరానికి విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కంటి పరీక్షలు చేసుకోవాలనుకునే వారు ఉదయం చేరుకోవాలని కోరారు కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తమ తమ హెల్త్ కార్డులు తప్పకుండా తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయ కోశాధికారి నర్సింగ్ రావు వున్నారు.



## రికార్డులను పరిశీలించిన జెడ్పీ సీఈవో

**సూర్య భీమ్‌గల్**

భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈఓ బి. ఉష సందర్శించి, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని, ప్రస్తుతం నడుస్తున్న పనులను వెంటనే పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ ను ఆదేశించారు. తదనంతరం బాబాపూర్ పల్లె ప్రకృతి వనం నర్సరీని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ శ్రీనివాస రావు, సీనియర్ అసిస్టెంట్ నవీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ ఎంపీఓ జావిద్, సూపరిండెంట్ భీమయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ ,ఉపాధి హామీ ఎపిఓ జి నర్సయ్య మరియు మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకై అవగాహన సదస్సు

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దరి చేరవద్దని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో జిల్లా ఇన్చార్జ్ సోమనాథ్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మాదాకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన జీవితం సర్వనాశనం అవడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. గ్రామంలో పాటు, చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి సోమనాథ్, బోధన్ టౌన్ సిఐ వెంకట్, నారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎశ్రీూర్ణచందర్ మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగపుత్రులకు చేప పిల్లల పంపిణీ

**సూర్య ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలోని శివాలయ ప్రాంతంలో ఎంపీడీవో శంకర్ నాయక్, తహసిల్దార్ కే. ధన్వాల్, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రమోటర్ కోట అబ్బయ్య ఆధ్వర్యంలో గురువారం జాన్కంపేట్, కుర్నాపల్లి, అంబం, పోచారం, తానాకాలన్, పెంటకాలన్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల గంగపుత్ర సంఘాలకు సుమారు రెండు లక్షల 48వేల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు చెరువులో విడుదల చేసిన చేప పిల్లలను కాపాడుకొని, పెద్దవి అయిన తర్వాత దళారులను ఆశ్రయించకుండా, తమ సొంతంగా మార్కెట్లో విక్రయించి, ఆర్థికంగా బలపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలో ఓ వ్యక్తి పులి చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం., ఎడపల్లి గ్రామానికి చెందిన (43) ఫ్రిడ్జ్ మెకానిక్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని, బుధవారం మధ్యాహ్నం కాలకృత్యాలకు అని పులి చెరువుకి వెళ్లి ప్రమాదవశాత్తు పడ్డాడని, గురువారం ఉదయం మృతదేహం పైకి తేలడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మెన్ పద్మ శ్రీకాంత్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని 12 వార్డులలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. పెద వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, వినోద్ గౌడ్ ,కౌన్సిలర్లు నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, అజార్, ఇంతియాజ్ ,షేకావత్, గయాజుద్దీన్ పోచయ్య గిర్ధవర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూములు లబ్ధిదారులకు కేటాయించాలి

**సూర్య బికనూర్**



మండల కేంద్రంలో గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సమాచార హక్కు చట్ట జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ చెప్పారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులను గుర్తించి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు వారికి డబుల్ బెడ్ రూములు కేటాయించలేదని, వెంటనే డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, కర్రోల్ల రాజు, గోసు రమేష్ పాల్గొన్నారు



## తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" వ్యాసరచన

**- సీఐ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం, ఆర్కే ఎస్ ఆర్ కె, డిగ్రీ కాలేజీ లలో, వి ఆర్ కె జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు "తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" మరియు "విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం" అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించినట్లు కామారెడ్డి పట్టణ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు కళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

**సూర్య రెంజల్**

రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో మద్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై సాయన్న తెలిపారు. వివరాలకు వెళ్తే గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి మద్యాన్ని విక్రయిస్తున్నారని సమాచారం మేరకు దాడి చేయగా 24 బీరు సీసాలు, 48 సి ఎల్ సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. సుమారు 9000 రూపాయలు విలువ ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఐకెపి ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామంలోని రైతులందరూ దళారులకు అమ్ముకుండా ఐకెపి ద్వారా ఏర్పడి చేసిన కొనుగోలు కేంద్రంలోని మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. ఏ గ్రేడ్ ధర 2320 సన్నం రకం గవర్నమెంట్ డిక్లరేషన్ 500 బోనస్ ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందన్నారు. రైతులకు మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పెద్దపీట వేస్తుందని, గ్రామంలో కాకుండా మండలంలోని రైతులందరూ మహిళా సంఘ సభ్యులు అందరూ యువకులు, కార్మికులు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వినియోగిం



చుకుని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. అనంతరం మహిళా సంఘ సభ్యులు కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్యని ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా డిపిఎం సాయిలు మాట్లాడుతూ ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలు నిజామాబాద్ జిల్లాలో 65 గ్రామ సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులందరూ తుకం జోకిన వెంటనే రైతు పాస్ బుక్కు జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఇవ్వాలన్నారు. మంచి ధాన్యాన్ని తీసుకువచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐకేపీ ద్వారా వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్, ఐకేపీ సేర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, భీమ్‌గల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోదిరేస్వామి జిల్లా నాయకులు కుంట రమేష్, అనంతరావు, రాజు, జెజెనర్సయ్య, గోపాల్ నాయక్, గ్రామ నాయకులు బాలగంగాధర్, చిన్న జలంగౌడ్, నితీష్, రమేష్, విడిసి సభ్యులు గ్రామ సంఘం అధ్యక్షురాలు, ధరణి, వివో రత్నాకర్, గ్రామ యువకులు గ్రామ రైతులు గ్రామ మహిళా సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## లింగంపేటలో బంద్ ప్రశాంతం,సంపూర్ణం

**-స్వచ్ఛందంగా బందు పాటించిన దుకాణాలు,విద్యాసంస్థలు**

**-గొడవలకు తావివ్వకుండా పోలీస్ బందోబస్తు**

**సూర్య లింగంపేట్**




హిందూ దేవాలయాలపై దాడులకు నిరసనగా లింగంపేట్ మండల కేంద్రంలో హిందూ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం వాణిజ్య వ్యాపారస్తులు, కళాశాల, పాఠశాలలు, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంధు పాటించాయి.
హిందూ ఆలయాలపై దాడికి పాల్పడిన వ్యక్తులపై వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ లింగంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి జంబీ హనుమాన్ మందిరం వరకు పార్టీల కతీతంగా ర్యాలీతీశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందూ అలయాలపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీలు వేరైనా హిందువులందరం ఒకటేనని హిందూ దేవలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ ర్యాలీలో హిందూ బందువులు, పార్టీలకతీతంగా పాల్గొ



న్నారు. బందు సాయంత్రం వరకు కొనసాగి ప్రశాంతం వాతావరణంలో ముగిసింది. ఈ బంధు సందర్భంగా ఎలాంటి గొడవలకు తావివ్వకుండ లింగంపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందో బస్తు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఏస్ఐ మహేష్, నాగిరెడ్డిపేట్ ఏస్ఐ మల్లారెడ్డి, ఏఎస్ఐలు, జమేదారులు మొత్తం 40 మంది పోలీస్ లు పాల్గొన్నారు.

## మహిళలకు నూతన చట్టాలపై అవగాహన అవసరం

**సూర్య బిక్కనూర్**



మహిళలకు నూతన చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా జడ్జి నాగరాణి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన మండల సమైక్య సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను నివారించడానికి మహిళలకు ప్రత్యేక నూతన చట్టాలు వచ్చాయని, మహిళా సమైక్య సభ్యులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి ప్రతి మహిళను చైతన్యవంతం చేయాలని ఆమె సూచించారు. సమాజంలో నేరాలు జరగకుండా ముందుగానే మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా డిపిఎం సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా సమైక్య సభ్యులకు వచ్చే సదుపాయాలను, పెన్షన్ వివరాలను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్సై సాయికుమార్, ఏపీఎం శ్రీనివాస్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కుమ్మరి రాజమణి, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, ఐ కే పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డాక్టరెట్ పట్టా పొందిన రవీందర్ కు సన్మానం

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న టి. రవిందర్ డాక్టరెట్ పట్టా పొందడంతో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. పెద్దన్న కళాశాల సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించారు. పూలమాల వేసి షాల్వతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ పెద్దన్న విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ రాజనీతి శాస్త్రం లో " స్టడీ ఆన్ కాలేజ్ స్టూడెంట్ పొలిటికల్ ఆక్టివిటీస్ అండ్ ఆన్ లైన్ సోషల్ మీడియా " అనే అంశంలో చేసిన పరిశోదనకు గాను సన్ రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ నుండి డాక్టరెట్ డాక్టరెట్ పట్టా పొందడం చాలా సంతోషకరమన్నారు. అంతేగాకుండా " జ్ఞానప్రకాష్ పాఠక్ " మార్గదర్శకంలో పరిశోదన చేసి పి ఎచ్ డి చేశారన్నారు. మా కళాశాల తరపున ప్రొఫెసర్ రవిందర్ డాక్టరెట్ పట్టా పొందడం కళాశాలకు మరియు కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇలాంటి మహోన్నతమైన అవకాశాలు వచ్చినప్పుడు పట్టా పొందిన వారికంటే తోటి ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారే ఆనందపడతారన్నారు. ఇలాంటి మధురమైన సంఘటనలు జీవితంలో మరిచిపోలేనివిగా నిలిచిపోతాయని అన్నారు. ఇదిలాఉండగా నాగూర్ కర్నూల్ జిల్లా, యన్మ న్ బెట్ల గ్రామానికి చెందిన తుమ్మలరాజుల ఈశ్వరమ్మా, వెంకటయ్య ల కుమారుడైన రవిందర్ డిగ్రీ, పీజీ, కోర్సులను ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తిచేశరన్నారు. మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన రవీందర్ ఇంత ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కృషి చేసిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యు పాశాలుగా మారుతున్న వరి ధాన్యం కుప్పలు

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండలకేంద్రముతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో వరి కోతలు జోరందుకోవడంతో కోసిన ధాన్యాన్ని రైతులు రహదారి పైన ఆరబోయడముతో వాహనదారులు ప్రమాధాబారిన పడి మృతి చెందుతున్నారు. రహదారి పైన ధాన్యాన్ని ఒక వైపు కాకుండా రెండు వైపులా అరబెట్టడమే వీరికి శాపంగా తయారయింది. అంతేకాకుండా పెద్ద పెద్ద బండ రాళ్లను సైతం అడ్డుగా పెడుతున్నారు. రహదారిపై వెళ్లే వాహనదారులు రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాల వెళుతురుకి ముందు వరి ధాన్యం కుప్పలు కనపడక ప్రమాదం బారిన పడుతున్నారు ప్రతి సంవత్సరం ఇలాగే ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారు . ఈ ప్రమాధములో వాహన దారులు గాయాల పాలయ్యి కుటుంబాలు రోడ్డుపాలవ్వడమే కాకుండ కుటుంబ సభ్యులను కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు రైతులు వారికి తెలియకుండానే కారకులు అవుతున్నారు దయచేసి రోడ్డు పై అరబెట్టే ధాన్యాన్ని ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలిని వాహన చోదకులు కోరుతున్నారు.

## సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలి

**- కౌన్సిల్ ఫర్ సిటిజన్ సభ్యులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 (19 వ ఆవిర్భావ) దినోత్సవము సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రతి ప్రభుత్వ కార్యాల యాలలో నెలకోల్పాలని సీసీఆర్ కామారెడ్డి జిల్లా సభ్యులు అడిషనల్ కలెక్టర్ కి మరియు పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ముత్యాల అశోక్ కుమార్ మాట్లాడుతూ., సమాజంలో అవినీతిపరులకు కఠిన శిక్షలు పడాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం సీసీఆర్ నూతన సభ్యులకు జాయినింగ్ లెటర్లు అందించారు. ఈ కార్యక్రమంలో కరీముద్దీన్, శ్రావణ్ కుమార్, సయ్యద్ మేహరాజ్, ముజీబ్, యూసుఫ్, భాస్కర్, మునీర్ మలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ ప్రాంగణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

**సూర్యా బిక్కనూర్**




మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ యాదగిరిరావు చెప్పారు. గురువారం ఆయనను దక్షిణ ప్రాంగణంలోని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నారాయణ గుప్తా, హాస్టల్ వార్డెన్ డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, దిలీప్ పాల్గొన్నారు

## ఎన్‌పిఆర్‌డి 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య బోధన్**




ఎన్ పి ఆర్ డి నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం బోధన్ మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గైని రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్, జిల్లా అధ్యక్షులు గైని రాములు మాట్లాడుతూ., అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగుతున్నవని, దీనికి రాష్ట్ర గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి సీతక్క, సభ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఎన్ పి ఆర్ డి వెంకట్, వక్తలు ముత్తినేని వీరయ్య, చైర్మన్ టీ వి సి సి. శ్రీ మురళి ధరన్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్.పి.ఆర్.డి. ఉమర్ ఖాన్, చైర్మన్ హెలెన్కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి ఎం అడవయ్య, సంబు రాజన్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయమ్మ, మహిళా విభాగం కన్వీనర్ వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ప్రతినిధులు, వికలాంగులందరూ హాజరవుతున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోకల నాగలక్ష్మి, ఆవుల సాయిలు, మంగలి సాయిలు, గోపి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటన

**సూర్య మాచారెడ్డి**



మాచారెడ్డి మండల కేంద్రంలో గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండల కేంద్రంలోని డ్రాగన్ పండ్ల తోట కొత్తపల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట లోని వరి ధాన్య కేంద్రం, మాచారెడ్డి మండల కేంద్రంలోని సారీ సెంటర్, లక్ష్మీరావులపల్లి లోని డైరీఫాం లను సంబంధిత అధికారులతో సందర్శించారు. తక్కువ పంట పెట్టుబడి ఎక్కువ సంపాదన వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 26, 27 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలు

## -సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

**సూర్య నిజామాబాద్,**




ఈనెల 26, 27 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు వెల్లడించారు. మహాసభలు స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరుగుతున్నాయని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 26న ఉదయం గంటలకు10గంటలకు మహాసభ సందర్భంగా స్థానిక ధర్నా చౌక్ నుండి ర్యాలీ రైల్వే స్టేషన్ మీదగా రాజీవ్ గాంధీ ఆడిటోరం వరకు ర్యాలీ ఉంటుందని అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బహిరంగ సభ కొనసాగుతుందని తెలిపారు.బహిరంగ సభకు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, టి. జ్యోతి, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వీ. రమ హాజరవుతున్నారని తెలిపారు. బహిరంగ సభ అనంతరం ప్రతినిధుల సభ కొనసాగుతుందని అన్నారు. దేశ రాజకీయాలలో సిపిఎం కీలక పాత్ర పోషిస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసునని, దేశానికి ఇరుసు లాంటి వ్యవసాయరంగం సంక్షంలోకి నెట్టివేసే చట్టాలని కేంద్ర ప్రభుత్వం చేస్తే దేశంలోని రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాలను కలిసొచ్చే వారందరినీ కలుపుకొని పోరాట కూటమిని ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిపిఎం ముందు వరసలో నిలిచిందన్నారు. అందులో భాగమే 14నెలల పాటు కొనసాగిన రైతు పోరాటం, 750 మంది రైతులు పోరాటంలో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వం పోరాటానికి మెడలు వంచక తప్పలేదని, మొదటిసారిగా తలొగ్గి చేసిన చట్టాలను వెనక్కు తీసుకున్నదని వెల్లడించారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని, ఇది ప్రపంచంలోనే సాధించిన సమరశీల పోరాట విజయం సిపిఎంకే దక్కిందన్నారు. అలాగే కార్మికుల సంక్షేమం కోసం 44చట్టాలుగా ఉన్న వాటిని 4కోడ్లుగా మార్చి అభద్రతలోకి కార్మిక వర్గాలకు నెట్టివేసిన మోడీ ప్రభుత్వంపై చట్టసభలో సిపిఎం పోరాటం చేసిందని అన్నారు. సిపిఎం మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ఆల్ ఇండియా మహాసభలు ఏప్రిల్లో జరుపుకోవాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. మహాసభకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, రైతులు హాజరై పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు విస్తరణలో ఇరువర్గాలకు సమన్యాయం పాటించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**సూర్య బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న డ్రైనేజీ పనులలో అన్ని వర్గాల వారికి సమ న్యాయం పాటించాలని బీర్కూర్ దుకా ణ సముదాయ యాజమానులు ,గ్రామ యువత తాహశీల్దార్ లతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ., ఒక సామాజిక వర్గానికి చెందిన షట్టర్లను తొలగించ కుండానే డ్రైనేజీ నిర్మిస్తున్నారని ఇలా చేయడం వల్ల విభేదాలు వచ్చే అవకాశం ఉందని, అన్ని వర్గాలకు సమన్యాయం పాటించాలని తెలియ జేశారు. అధికారులు సమస్యని పరిష్కరించక పోయినటువంటి ఎడల సబ్ కలెక్టర్ కి, అదేవిధంగా కలెక్టర్ కి ఫిర్యాదును అందిస్తామని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో శశికాంత్, వడ్ల బసవరాజ్ ,మేకల గాలయ్య, సంతోష్, ప్రవీణ్, క్యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన బోధన్ మున్సిపల్ చైర్మన్

**సూర్య బోధన్**



ఇటీవల గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అంతరెడ్డి రాజేందర్ నివాసంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి కౌన్సిలర్ శరత్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ., కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి మహే ష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో అందరికీ సమోచిత స్థానాన్ని కలిగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలూరు భోజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద చిన్న, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్, అడ్వకేట్ సాగర్, అర్షద్ పాషా, అశఫాకా పాల్గొన్నారు.

### పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వైద్యాధికారులు కిరణ్ దేశ్పండే, ఉమామ సహేర్ తెలిపారు.సుమారు 433 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశమన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వినిత,కల్యాణి, పాషా,గంగాధర్, పుష్ప,మహేశ్వరి,గోపాలమిత్ర సుధీర్,పాల్గొన్నారు.

### కులగణన సర్వేపై అవగాహన

**సూర్య లింగంపేట్**



కులగణన సర్వేను పక్కాగా చేపట్టాలని డిప్యూటీ ఎస్ఓ శివకుమార్ అన్నారు. గురువారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టబోయే కులగణన పై కార్యదర్శులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని వార్డు వైస్,హౌస్ హెూల్డర్ ప్రకారం కులగణన చేపట్టాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, మండల గణాంక అధికారి శ్రీకాంత్,ఎంపీఓ మలహరి,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

### దేవనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**- ఎస్ఐ రాజు**

**సూర్య కామారెడ్డి**



పోలీస్ అమరవీరుల స్మృతిలో భాగంగా దేవనపల్లి పోలీస్ స్టేషన్ నలో కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ సూచనల మేరకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కాలేజ్ స్టూడెంట్స్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ విధానము వెపన్స్ వాటి యొక్క యూసేజ్ వివరించడం జరిగింది. ఈ ప్రోగ్రాం మైనారిటీ కాలేజ్ స్టూడెంట్స్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ లెక్చరర్స్ దేవనపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య కామారెడ్డి**



జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి పిఎస్ పరిధిలోని నరసన్నపల్లి బస్టాండ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి సుమారు 40 నుంచి 45 సంవత్సరాల గల వ్యక్తి మరణించినట్లు రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సమాచారంగా మేరకు వెళ్లి చూడగా మరణించి ఉన్నాడు అని. ఇతను తెలుపు గడ్డం నల్లని చొక్కా బూడిద కలర్ ప్యాంటు వేసుకున్నడని, ఎవరైనా గుర్తు పడినట్లు అయితే ఈ కింది నంబర్లకు సమాచారం అందించగలరు.కామారెడ్డి రూరల్ సిఐ 8712686148 దేవునిపల్లి ఎస్సై 8712686150.

### భీమ్‌గల్‌లో దొంగల హల్ చల్

**సూర్య భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు .ఎవరూ లేరు ఇంటిని టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. బుధవారం మధ్యరాత్రి సమయంలో బడా భీమ్‌గల్ గ్రామానికి చెందిన చిత్తరి ప్రభాకర్ ,ముఖేష్ ఇండ్లలో చోరికి పాల్పడ్డారు. ఇద్దరు అన్నదమ్ములు ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో వున్న సుమారుగా మూడున్నర తులాల బంగారం ఆభరణాలు మరియు కొంత నగదును దొంగలించినారని చిత్తారిలక్ష్మీ దరఖాస్తు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

### పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన పడిగేల గోవర్ధన్ గత 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి గురు వారం ఆయనను ఎల్లారెడ్డి ఉపాద్యాయ విశ్రాంతి భవనం లో కలిసి శాలువాతొ సన్మానించి పుష్పగుచ్చం అందించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., ఉపాద్యాయ సేవలు అందించడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఆయన తన శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో గడపాలని ఈ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాద్యయులు తాటి చెట్టి గోపాల్, తో పాటు తదితర విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**సూర్య ఎడపల్లి**




అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం తరపున కేంద్రంలో ధర్నా చేసి తహసీల్దార్ కే. ధన్వాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అఖిల భారత ప్రగతిశీల జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని, రైతులకు వరి కోతలు మొదలై చివరికి చేరిన గాని ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. రైతులకు మద్దతు ధర కల్పించి రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటని, రైతులకు 500 రూపాయలు బోనస్ ఇవ్వకుండా రైతులకు మోసం చేయడానికి సిద్ధపడుతున్నారు. రైతులు వడ్లు ఆరపెట్టి నెలలు కడుస్తున్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేకపోవడం సరికాదని, తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత పగశీల రైతు సంఘం ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తిరుపతి, మల్లేష్, కాశ రవి, చింతల పోశెట్టి, ఏ గంగారాం, రెంజల్ పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

**సూర్య రెంజల్**



కుటుంబానికి పెద్ద దిక్కు అయినటు వంటి వ్యక్తి అనారోగ్యం గురికావడంతో చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన తౌటి పెద్దన్న అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా, ఆయన చికిత్స నిమిత్తం మేరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబీకులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీకోసం మేము సేవా సంస్థ సభ్యులు పోతాజీ, గంగాధర్, శ్రీకాంత్ గంగాధర్, తదితరులు ఉన్నారు.

### రైతులకు నీటి పొదుపుపై అవగాహణ

**సూర్య మోర్తాడ్**




రైతులు అధికశాతం నీటిని వాడుతూ వరి సాగు చేస్తున్నారని, అలాకాకుండా తక్కువ సాగు నీటితో వరి సాగు చేసే విధానం పై డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా ఏరియా మేనేజర్ ఎర్ర లహరి రైతులకు అవగాహణ కల్పించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం రైతుల పంటపొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సాగు నీటిని ఎలా పొదుపు చేసి పంట దిగుబడి పొందవచ్చు అనే అంశం పై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఎరువు, విత్తనాలు ఒకేసారి వేసుకునేటట్లు “ సీడ్ కమ్ ఫెర్టీ డ్రీల్ “ యంత్రంతో పొడి భూమిలో వరి పండించడం వల్ల సుమారు 15 నుండి 20 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. దింతో పాటు కూలీల కొరతను కూడా అడిగమించవచ్చాన్నారు. ఈ విధానం వల్ల నెల రోజుల సమయం కలసివస్తోందని అన్నారు. కేవలం ఎకరాకు 12 కేజీల విత్తన సామాగ్రి సరిపోతుందని తెలిపారు. ముఖ్యంగా వరి నాట్లు వేసేముందు వరుసలో విత్తనాలు వేసే విదంగా చూసుకోవాలన్నారు. ఇలా వరి నాట్లు వేయడం వల్ల వరి చేనుకు మంచి గాలి, వెలుతురు తలగడం తో చెడు పీడల సమస్యల నుండి పంటను కాపాడుకోవచ్చునని స్పష్టం చేశారు. అంతేగాకుండా పంట దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎఫ్ సమత్న, తరుణ్ , రైతులు నిమ్మ రాజేశ్వర్, కోమిరె రమేష్, సంజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**- అటవీ భూముల ఆక్రమణ దారులు గౌరారం గ్రామస్తులపై దాడి.. - గౌరారం శివారులో ఉద్రిక్తత పరిస్థితులు..**

**- జాయింట్ సర్వేను అడ్డుకుంటున్న ఆక్రమణదారులు**

**గాంధారి సూర్య**

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం బ్యాన్స్ వాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని గౌరారం శివారులో అటవీ భూముల ఆక్రమణ దారులు, గ్రామస్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.రెవిన్యూ, అటవీ అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. ఈ క్రమంలో అక్కడికి గౌరారం గ్రామంలో అటవీ భూమిని ఆక్రమించుకున్న కొందరు వచ్చారు. ఆ సమయంలో గౌరారం గ్రామస్తులకు, ఆక్రమణ దారులకు మధ్య కొంత వాగ్వివాదం జరిగింది. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది.

గత కొంతకాలంగా గౌరారం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని అటవీ భూమిని కాపాడాలని ఫారెస్ట్ అధికారులకు పిర్యాదు చేశారు. విషయం ముఖ్యమంత్రి వరకు తీసుకోని వెళ్లారు. గౌరారం గ్రామస్తులు తమ అడవిని రక్షించాలంటూ అటవీశాఖ జిల్లా అధికారి మొదలుకొని, ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేశారు. ఆరు నెలలుగా గౌరారం అటవీ ప్రాంతంలో అడవుల నరికివేత కొనసాగుతుండగా గౌరారం గ్రామస్తుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం మేరకు ఫారెస్ట్ డివిజన్ అధికారి రామకృష్ణ తో పాటు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ గౌరారం శివారులో జాయింట్ సర్వే చేపట్టారు.అక్కడికి గౌరారం గ్రామస్తులు గాని, ఇతర గ్రామ లకు చెందిన ప్రజలు గాని ఎవరు



వెళ్లకూడదని నిబంధన పెట్టుకున్నారు. అధికారులు కలిసి జాయింట్ సర్వే నిర్వహిస్తుండగా ఒక్కసారిగా అటవీ భూమి 50 ఎకరాల వరకు ఆక్రమించుకున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన బధ్యానాయక్,అతని అనుచరులు, సోదరుని కొడుకులు గణేష్, రమేష్ అక్కడికి చేరుకున్నారు. సర్వే ఎలా చేస్తారని తాము భూములను కొన్నామని సర్వే ను అడ్డుకుంటామని ఆందోళన చేశారు.అప్పటికే అక్కడికి చేరుకున్న గౌరారం గ్రామస్తుల కు ఆక్రమణ దారులకు మధ్య మాట మాట పెరిగింది. గౌరారం గ్రామస్తుల పైకి దాడికి పాల్పడ్డారు. ఈ విషయంలో గౌరారం గ్రామస్తులకు, బాద్యానాయక్ సోదరుని కొడుకుల మధ్య ఘర్షణ చెలరేగింది. మాట మాట పెరిగిపోయి దాడులకు పాల్పడే వరకు వచ్చింది. శాంతియుతంగా మాట్లాడుకుందామన్న వినకుండా ఘర్షణకు పాల్పడ్డారు.పరిస్థితి తెలుసుకున్న గాంధారి ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఒకపక్క అటవీశాఖ అధికారులు, మరో పక్క రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహిస్తుండగా బాద్యానాయక్ సోదరుని కొడుకులు గణేష్, రమేష్ తమపై దాడులకు పాల్పడ్డారని గౌరారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గౌరారం అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున అటవీ భూములను ఆక్రమించుకున్న బధ్యానాయక్ జాయింట్ సర్వే జరగకుండా అడ్డుకోవడానికి గొడవలకు దారితీస్తున్నారంటూ గౌరారం గ్రామస్తులు మండిపడ్డారు. ఎవరు వచ్చినా గౌరారం అటవీ ప్రాంతంలో ఒక్క చెట్టును కూడా



నరకనీయకుండా అటవీ భూమిని రక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలి రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమ గ్రామ శివారులో అటవీ భూములను ఆక్రమించుకున్న బధ్యానాయక్ ఉద్దేశపూర్వకంగా వారి కుటుంబ సభ్యులను తమ పైకి రెచ్చగొట్టి పంపి గొడవలకు దారితీస్తున్నారంటూ గౌరారం గ్రామస్తులు ఆరోపించారు.. ఆక్రమించుకున్న అటవీ భూమిని స్వాధీనం పరచుకోవాలంటూ గౌరారం గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేకుంటే తామే ప్రత్యక్ష చర్యకు పూనుకొని ఆక్రమించుకున్న భూములను స్వాధీన పర్చుకుంటామని గౌరారం గ్రామస్తులు హెచ్చరించారు.జాయింట్ సర్వే చేస్తున్న %ూతీఅశీశ్రీస% సహకరిస్తున్న గ్రామస్తులపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని గౌరారం గ్రామస్తులు కోరారు. గత ఆరు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నామని సర్వే నిర్వహించి మా గ్రామ శివారులో ఉన్న రెవిన్యూ, అటవీ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేశారు. అధికారులు ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా అటవీ భూమిని కాపాడాలని అన్నారు. ఒకవేళ ఎవరు స్పందించకుంటే తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి

**బీబీపేట్ సూర్య**

మండల కేంద్రం లో గురువారం నాడు బస్టాండ్ ప్రాంతం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం యం,పీ,డి,ఓ,ఆఫీసు ముట్టడి చేశారు. అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ, ఆద్వర్యంలో బీడీ పరిశ్రమలో పనిచేయు కార్మికుల అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2014,పిబ్రవరి 28,తేదీ కటాఫ్ తేదీని తొలగించి ,2016,ల జీవన భృతిని 4016 కోరారు. అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర



అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు,రాష్ట్ర నాయకులు, నగరపు యెల్లయ్య, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ, రాష్ట్ర అధ్యక్షురాలు ,అనూసుయ,రాష్ట్ర నాయకురాలు,,వెంకట లక్ష్మి, కుర్తి లింగం,మాట్లాడుతూ. కార్మికుల ఓట్లు తో అధికారం లోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం సిగ్గు చేటు,ఇప్పటికీ క్తై ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి బీడీ పరిశ్రమ లో పనిచేయు, బీడీ కార్మికులకు ప్యాకర్లకు,బట్టి, చటన్ తదితరులకు ఇవ్వాలని లేనిచో రానున్న స్ధానిక ఎన్నికలలో బీడీ కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు ,కోప్టా చట్టం పెట్టడం,%+ూ%,పెట్టడం మూలంగా బీడీ కార్మికులకు చేతినిండా పనిలేదు, నేలలో 10,రోజు పనిలేదు, దీనిద్వారా బీడీ కార్మికులకుటుంభలు తీవ్ర ఆర్దిక ఇబ్బందులు



పడుతున్నారు, అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర,ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు, నగరపు యెల్లయ్య, రాష్ట్ర కోషదికారి సైయ్యద్,కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు, నాంపల్లి,,,శ్రామిక శక్తి,బీడీ వర్కర్,యూనియన్,రాష్ట్ర నాయకులు కుర్తి లింగం,బిఎల్ టీయూ జిల్లా నాయకులు,గంగాదర్,యస్,రాంచేంద్రం,లక్ష్మి నారయణ,శివనందం,నర్సింలు,శంకర్,రోజా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న కామారెడ్డికి మందకృష్ణ మాదిగ రాక

**సూర్య కామారెడ్డి**

ఈరోజు కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ మహాసభ విష్కరించడం జరిగింది ఈనెల 28 తారీకు నాడు మందకృష్ణ మాదిగ ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగే సమావేశానికి ఉమ్మడి జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చేస్తున్న సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది పెద్ద ఎత్తున మాదిగలు మాదిగ ఉపకులాలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మైలారం బాలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు సత్తి గారిలక్ష్మి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తూరు యాదగిరి పుల్లూరి పురుషోత్తం గుండెల్లి కాశి రాములు మండల అధ్యక్షుడు మాచారెడ్డి బట్ట రమేష్ రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లావణ్య బాణాపురం బుజ్జి గాని రాకేష్ జాను మాచారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల బియ్యం దళారుల పాలు...

**- అధికారులకు వాటా అటువైపు చూడని వైనం**

**సూర్య కామారెడ్డి**



ఇష్టం వచ్చినట్టు నడిపిస్తున్న పిడిఎస్ బియ్యం దుకాణాలు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో గల శ్రీ శివ సాయి ట్రేడర్స్ వ్యవసాయ పంటల ఉత్పత్తి పేరుతో షాపును నెలకొల్పి , పేరుకు మాత్రమే మక్కలు ,వడ్లు, చింతపండు ,చింత గింజలు,నూకలు కొంటున్నామని చెప్పడం జరుగుతుంది. కానీ ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పిడిఎస్ బియ్యాన్ని కొంటున్నారు, ఇంత జరిగిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడం లేదు, కనీసం తనిఖీలు కూడా లేదు , లైసెన్స్ తీసుకోవడం ఒకటి వారు నడిపించే దందా మరొకటి పక్కదారి పడుతున్న పిడిఎస్ బియ్యాన్ని అధికారులు పట్టించుకోకపోవడం లేదు, ఇప్పటికైనా ఇలా కామారెడ్డి పట్టణంలో విచ్చలవిడిగా నూకలు, వడ్లు, చింతపండు, చింత గింజల పేర్లతో గల్లీకో దుకాణలు నడిపిస్తున్నారు. ఇలాంటి వారి పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

**- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్**

**సూర్య కామారెడ్డి**



కాంగ్రెస్ పాలనలో ఎవరు సంతోషంగా లేరని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ అన్నారు ఆయన గురువారం నాడు హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ లో జరిగే పోరుబాటకు వెళుతున్న సమయంలో డిచ్పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్న పోలీసు భార్యలు మాజీ మంత్రి కేటీఆర్ ను అడ్డుకున్నారు తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ ను వేడుకున్నారు వారి విజ్ఞప్తి మేరకు అసెంబ్లీలో చర్చిస్తామని తప్పకుండా న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు కేటీఆర్ వెంట ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఉన్నారు కాగా అదిలాబాదులో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం జిల్లా భారత రాష్ట్ర సమితి నేతలు కలిసి స్వాగతం పలికారు సదాశివానగర్ మండలం కుప్పియాల స్టేజి వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు ప్రజలు అన్ని ఆలోచిస్తున్నారని త్వరలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమందికి చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ రెండు పంటలైన రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

# తీవ్రంగా నష్టపోయాం ఆదుకోండి

**సూర్య మోర్తాడ్**



గ్రామంలోని మురికి నీరు ఊర పెద్ద చెరువులోకి చేరడం వల్ల చెరువు లో చేపలు చనిపోయాయని దింతో తీవ్రంగా నష్టపోయమని ఆదుకొమ్మని డిప్యూటీ తహసీల్దార్ సుజాత కు గురువారం వినతి పత్రం అందజేసి వారి గోడును వెళ్ళగక్కారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెళితే మోర్తాడ్ మండలం దొంకల్ గ్రామ శివారులో ఊరుచెరువు ఉంది. ఇందులో ప్రతి సంవత్సరం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చేపల పెంపకం చేపడుతారు. ఈ మధ్య కాలంలో గ్రామంలోని మురికి నీరు మొత్తం చెరువులోకి రావడంతో చెరువు నీరు దుర్గంధం తో నిండి పోయింది. దీనికీతోడు చెరువు తూమ్ లు మూసుకుపోయాయి. నీరు బయటకు వెళ్లకపోయేసరికి దుర్గంధం నీటిలో ఉన్న చేపలకు ఆక్సిజన్ దొరకక చనిపోయినట్లు సంఘం సభ్యులు తెలిపారు. సుమారు 2 టన్నుల చేపలను కోల్పోయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో చేపలు చనిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. చెరువులో పెంచుకొన్న చేపల మీద ఆధారపడి జీవిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఆదుకోకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.